GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 30-04-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## చౌటుప్పల్‌ను మోడల్ మున్సిపాలిటీగా
# అభివృద్ధి చేయాలి



- పల్లం గంగారం,సందగళ్ల విజయ సతీష్, బాబా షరీఫ్,షేక్ నబీబి జానీ బాబాలు కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నిక....
- కో -ఆప్షన్ సభ్యులకు నియామక పత్రాలు అందజేత
- వెనకబడిన వార్డులకు ప్రాముఖ్యత ఇచ్చి అభివృద్ధి చేసుకోవాలి...
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## పార్కు స్థలాల కబ్జాలపై ఫిర్యాదు



## భక్తికొండగా – గోలనుకొండ: ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య







## కాళేశ్వరంలో అంత్య పుష్కరాల పోస్టర్ ఆవిష్కరణ

### - పోస్టర్ రిలీజ్‌తో అంత్య పుష్కరాల సందడి ప్రారంభం



క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి కాళేశ్వరంలో నిర్వహించనున్న అంత్య పుష్కరాల సందర్భంగా ప్రచార కార్యక్రమాలు వేగం అందుకున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర సచివాలయంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అంత్య పుష్కరాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. మంత్రి కొండ సురేఖ, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో పాటు పాలకవర్గ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పుష్కరాలు ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన వేడుకలని, కాలేశ్వరంలో నిర్వహించే ఈ అంత్య పుష్కరాలకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివస్తారని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నదని, భద్రత, పారిశుద్ధ్యం, తాగునీరు, రవాణా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వెల్లడించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పుష్కరాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ, కాలేశ్వరం పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందినదని, ఈ పుష్కరాలు భక్తులకు విశేష ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తాయని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, జిల్లాస్థాయిలో అన్ని శాఖలను సమన్వయం చేస్తూ ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు.

# పార్కు స్థలాల కబ్జాలపై ఫిర్యాదు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) జిహెచ్ఎంసి శంషాబాద్ జోన్, బడంగ్పేట్ సర్కిల్ నాదర్గుల్ డివిజన్ అల్మాస్గూడ గ్రామంలోని సర్వే నెంబర్ 31, 32, 33, 34లో పార్కు స్థలం కబ్జా విషయంపై బడంగ్పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యని యువ మోర్చారాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామిడి శూరకర్ణ రెడ్డి కలిసి పిర్యాదు చేయడం జరిగింది. రామిడి కళావతి కాలనీకి సంబంధించినటువంటి పార్కు స్థలం 294 గజాలు, బిఎస్ఆర్ నగర్ కాలనీ సంబంధించిన పార్కు ప్రభుత్వ స్థలం 1001 గజం మొత్తం 1295 గజాలు ప్రభుత్వ పార్క్ స్థలము కబ్జాకు గురి కావడం జరిగింది. కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, రాత్రికి రాత్రి చుట్టు ప్రహరీ గోడ నిర్మించి పార్క్ స్థలాల కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, ఈ విషయంపై జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యకి విన్నవించగా వారు సానుకూలంగా స్పందించి తక్షణమే ఆ పార్కుని స్వాధీనం చేసుకుంటామని చెప్పి హామీ ఇవ్వడం జరిగిందని, రామిడి కళావతి కాలనీ, బిఎస్ఆర్ నగర్ కాలనీ వాసులకు పార్క్ అందుబాటులో తేచ్చేంత వరకు రాజీ లేని పోరాటం చేస్తానని పార్కును కాపాడి ప్రజలకు అందుబాటులో తెస్తానని ఈ సందర్భంగా శూరకర్ణ రెడ్డి తెలియజేయడం జరిగింది.


BHARATEEYA JANATA YUVA MORCHA
TELANGANA

# సింగరేణి అభివృద్ధిలో కార్మిక సంఘాల పాత్ర కీలకం



మందమర్రి ఏరియా జీఎం.ఎన్ రాధాకృష్ణ

మందమర్రి,ఏప్రిల్ 29 (క్రైమ్ మిర్రర్) సింగరేణి సంస్థ అభివృద్ధిలోనూ,బొగ్గు ఉత్పత్తి,ఉత్పాదకత లక్ష్యాలను సాధించడంలో కార్మిక సంఘాల పాత్ర అత్యంత కీలకమని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అన్నారు. బుధవారం మందమర్రి జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ) నాయకులతో 17వ స్ట్రక్చర్ మీటింగ్ను ఆయన అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం కేవలం ఉత్పత్తికే పరిమితం కాకుండా, కార్మికుల సంక్షేమానికి కూడా అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని స్పష్టం చేశారు.గత సమావేశంలో చర్చించిన అంశాల పురోగతిపై సమీక్ష జరిపిన ఆయన, ప్రస్తుతం యూనియన్ నాయకులు ప్రస్తావించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇప్పటి వరకు ఉత్పత్తి లక్ష్య సాధనలో అందించిన సహకారాన్ని భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఆయన కోరారు.ఈ సమీక్షా సమావేశంలో కార్మిక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ సెక్రటరీ అక్బర్ అలీ, సీనియర్ నాయకులు కంది శ్రీనివాస్, జీఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి. రమణ.అధికారులు ఎస్.కే గ్రూప్ ఏజెంట్ అబ్దుల్ ఖాదీర్, డీజీఎం (పర్సనల్) అశోక్, డీజీఎం (ఐఈడీ) కిరణ్ కుమార్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జా, డీజీఎం (ఈఎం) సురేష్, డీజీఎం (వర్క్ షాప్) దూప్ సింగ్, డీవైపీఎం సందీప్, సివిల్ ఎస్.ఈ శ్రీధర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల సమస్యల పరిష్కారాన్ని కృషి : బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) జిహెచ్ఎంసి శంషాబాద్ జోన్ బడంగ్పేట్ సర్కిల్ నాదర్గుల్ డివిజన్-57 అల్మాస్ గూడ శివాజీ చౌక్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ఉన్న ప్రధాన రహదారి చాలా ఇరుకుగా ఉండటం వల్ల స్థానిక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఉందని ఈ సమస్యపై ఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి స్పందిస్తూ, గతంలో ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా కొంతవరకు పనులు చేపట్టి మధ్యలోనే ఆపివేసిన విషయాన్ని ప్రస్తుత బడంగ్పేట్ సర్కిల్ డీసీ సమ్మయ్య దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన డీసీ సమ్మయ్య స్వయంగా ప్రాంతాన్ని సందర్శించి రహదారి పరిస్థితిని పరిశీలించారు. సమస్య తీవ్రతను గుర్తించిన ఆయన, ఆగిపోయిన పనులను తిరిగి ప్రారంభించి వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బోయపల్లి రాఘవేందర్ రెడ్డి సౌభాగ్య నగర్, స్వేచ్ఛ నివాస్, వినాయక హిల్స్ కాలనీ, శ్రీ శ్రీ హోమ్స్ నుండి జయశంకర్ కాలనీ వరకు ఉన్న డ్రైనేజీ సమస్యలను వివరంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన అధికారులు ఆయా సమస్యలను శాశ్వత పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇదే సందర్భంలో కోమటికుంట చెరువు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించి, ప్రజలకు అనుకూలంగా వాకింగ్ ట్రాక్గా అభివృద్ధి చేస్తామని డీసీ సమ్మయ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు ప్రజాప్రతినిధులతో పాటు శ్రీను ధనావత్, బాలాజీ రావు, వెంకట్, ఎల్ల శ్రీనివాస్ రెడ్డి, పానుగోటి రావు, సామయ్య, యాదయ్య, లక్ష్మణ్, రఘు తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్‌ను మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయాలి

చౌటుప్పల్, ఏప్రిల్ 29, క్రైమ్ మిర్రర్: చౌటుప్పల్ ను మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడానికి మున్సిపల్ పాలకవర్గ సభ్యులంతా కలిసికట్టుగా టీం వర్క్ తో పనిచేసి వెనకబడిన వార్డులకు ప్రాముఖ్యత నిచ్చి అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు.ఎన్నికల ప్రక్రియలో భాగంలో కోరం పదిమంది హాజరు కావలసి ఉండగా 12 మంది హాజరయ్యారు. పోటీలో ఉన్న నలుగురు కో -ఆప్షన్ సభ్యులకు కోరంలో పాల్గొన్న సభ్యులు మొత్తం మద్దతు తెలిపారు.అనంతరం కమిషనర్ గుత్త వెంకటరామిరెడ్డి కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన పల్లం గంగారం, సందగళ్ల విజయ సతీష్, బాబా షరీఫ్,షేక్ నబీబి జానీ బాబా ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.కోఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన వాళ్లకి నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఎన్నికైన కో ఆప్షన్స్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ...అందరూ కలిసికట్టుగా పనిచేసి చౌటుప్పల్ ను మోడల్ మున్సిపాలిటీ అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని, అభివృద్ధి విషయంలో తనతో ఎప్పటికప్పుడు చర్చించవచ్చని,పూర్తిగా వెనుకబడిన వార్డులకు ప్రాముఖ్యతనిస్తూ అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ నూతన కో ఆప్షన్ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులు మాట్లాడుతూ... తమ నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, మున్సిపల్ చైర్ పర్సన్ కు, కౌన్సిలర్లకు ,స్థానిక నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# భక్తికొండగా – గోలనుకొండ: ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఆత్మకూరు ఎం, ఏప్రిల్ 29/క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గోలనుకొండ గ్రామంలో ఘనంగా నిర్వహించిన నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన మరియు అభయ ఆంజనేయ స్వామి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనిత కూడా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమం ప్రారంభానికి ముందు బీర్ల అయిలయ్య మరియు వారి కుటుంబ సభ్యులు గ్రామంలోని శ్రీ శంభులింగేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకుని, స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నవగ్రహ విగ్రహాలు మరియు అభయ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించి, భక్తులకు దర్శనార్థం అందుబాటులో ఉంచారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. గోలనుకొండను భక్తి కొండగా మార్చారన్నారు.ప్రజలలో ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం పెరగాలంటే దేవాలయాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.అనంతరం, బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన అతిథి గృహాన్ని ఆయన ప్రారంభించారు. ఈ అతిథి గృహం గ్రామానికి వచ్చే భక్తులు, సందర్శకులకు సౌకర్యంగా ఉండేలా నిర్మించబడిందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి బీర్ల ఫౌండేషన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు బీర్ల ఫౌండేషన్ సభ్యులు భారీగా పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్మికులతో నిర్మితమవుతున్న చెపల చెరువు






## పరిశీలించిన అడిషనల్ డీఆర్డీఓ గుర్రం సురేష్

**ఆత్మకూరు(ఎం),ఏప్రిల్ 29/క్రైమ్ మిర్రర్:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజున అడిషనల్ డీఆర్డీఓ గుర్రం సురేష్ మండలంలోని ఖప్రాయపల్లి, తుర్కలరేపాక గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఖప్రాయపల్లి గ్రామంలో ఉపాధి హామీ కార్మికుల హాజరును మస్టరులో ఉన్న పేర్లను కార్మికుల వద్ద చదివి వినిపించారు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం తుర్కలరేపాక గ్రామ పంచాయతీలో నిర్మితమవుతున్న చేపల చెరువును పరిశీలించారు. కార్మికుల తో మాట్లాడుతూ మీకు నీడవసతి, మంచినీటి సౌకర్యం, ప్రథమ చికిత్స పెట్టె పనిప్రదేశంలో సమకురుస్తున్నారా అని కార్మికులను అడిగి తెలుసుకున్నారు. వారు సమకురుస్తున్నారని తెలపగా అడిషనల్ డిఆర్డీఓ సంతృప్తి వ్యక్తం చేశారు.కార్మికులు పని చేస్తున్నాము కానీ వేతనాలు రాక చాలా రోజులైంది అనగా ప్రభుత్వం విడుదల చేసింది త్వరలో మీమీ ఖాతాల్లో జమాఅవుతాయని తెలిపారు. ఎండలు అధికంగా ఉంటున్నందున కార్మికులు ఉదయం త్వరగా వచ్చి పనులు ముగించుకుని వెళ్ళాలని తెలిపారు. వడదెబ్బకు గురైనట్లైతే నీడలోకి తీసుకుని వచ్చి చల్లని నీటితో శరీరం అంతా తుడిచి ఓఆర్ఎస్ కలిపిన నీటిని త్రాగించి సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యుల సూచనలు అనుసరించాలని అన్నారు.కార్మికులు ఈ కేవైసీ అందరికీ రావటంలేదు అని అడుగగా ప్రభుత్వ నిబంధనలను అనుసరించి నడవాలని ఉపాధి హామీ కార్మికులకు తెలిపారు. ఉపాధి హామీ ఏపీఓ రమేష్, టీఏలు మల్లేశం, నిర్మల ఏఫ్ఏలు నర్మదా, మల్లేశం ఉపాధి హామీ కార్మికులు ఉన్నారు.

# తెలంగాణ జన సమితి ఘనంగా నాలుగో ఆవిర్భావ దినోత్సవం

**క్రైమ్ మిర్రర్ పాలేరు**

నేలకొండపల్లి కేంద్రంలో తెలంగాణ జన సమితి నాలుగో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో తెలంగాణ జన సమితిని విస్తరించేందుకు మండల, గ్రామ స్థాయి నాయకత్వం కృషి చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని



అన్నారు. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకొని, ప్రజల మధ్య ఉండే నాయకత్వాన్ని పెంపొందించాలని సూచించారు.మే 12న హైదరాబాద్‌లో జరగనున్న పార్టీ ప్లీనరీ సమావేశానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో పార్టీకి మంచి భవిష్యత్తు ఉందని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగితే గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలపడుతుందని తెలిపారు.

తెలంగాణ ఉద్యమం కోసం కష్టపడ్డ కార్యకర్తలను పార్టీ ఎప్పటికీ మరవదని, వారి సేవలను గుర్తిస్తూ వారికి అండగా నిలుస్తుందని మాదాసు శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మందటి వెంకటేశ్వర్లు, తీగ రాములు, అమ్మటు వెంకటేశ్వర్లు, బోయిన రామనాథం తదితరులు పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యకర్తల నినాదాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

## జైపూర్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎల్.భూమేష్




**జైపూర్, ఏప్రిల్ 29 క్రైమ్ మిర్రర్)** జైపూర్ పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా లింగపెల్లి భూమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీలలో భాగంగా ఇక్కడ పనిచేసిన ఎస్సై రాజశేఖర్ చెన్నూర్‌కు బదిలీ కాగా, రామగుండం కమిషనరేట్‌లో విధులు నిర్వహించిన భూమేష్‌ను జైపూర్‌కు నియమించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు న్యాయం అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తూ, నేరాలపై కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. ప్రజలు పోలీసులకు సహకరించి సమస్యలను వెంటనే తెలియజేయాలని సూచించారు.

## "పది" ఫలితాల్లో రెసిడెన్షియల్ గురుకుల విద్యార్థుల విజయకేతనం





**చౌటుప్పల్, ఏప్రిల్ 29, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రం బంగారుగడ్డ కాలనీ పరిధిలోని బాలికల గురుకుల విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరపు పదవ తరగతి లో 100% ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ టి.విజిత తెలిపారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో తమ తెలంగాణ రెసిడెన్షియల్ బాలికల గురుకులానికి చెందిన విద్యార్థులు మొత్తం 71 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా 71 మంది విద్యార్థినీలు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ టి. విజిత తెలిపారు. కే వాసిని576/600, సిహెచ్ భవ్య శ్రీ 576/600, సిహెచ్ వైష్ణవి570/600, ఏ కళ్యాణి 564/600 మార్కులు సాధించినట్లు తెలిపారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ టి. విజిత శుభాకాంక్షలు తెలియజేశారు. కృషిచేసిన అధ్యాపకులను అభినందించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**చౌటుప్పల్,ఏప్రిల్ 29, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణం,వలిగొండ రోడ్డులోని ఎస్.ఎం.రెడ్డి ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు కుమార్తె వివాహ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో... 'మహాదేవపూర్ సర్పంచ్'

### - నవదంపతులకు ఆశీస్సులు అందజేసిన హసీనా భాను



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి** మహాదేవపూర్ మండలంలో జరిగిన ఓ వివాహ వేడుకలో గ్రామ సర్పంచ్ హసీనా భాను పాల్గొని నవదంపతులకు ఆశీర్వాదాలు అందజేశారు. గ్రామ ప్రజల మధ్య ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా సర్పంచ్ హసీనా భాను మాట్లాడుతూ, "వివాహం అనేది రెండు కుటుంబాలను కలిపే పవిత్ర బంధం. సమాజంలో పరస్పర గౌరవం, ప్రేమతో ముందుకు సాగాలని" నవ దంపతులకు సూచించారు.వేడుకలో పాల్గొన్న గ్రామ పెద్దలు, యువత, మహిళలు సర్పంచ్ హాజరును అభినందించారు. గ్రామాభివృద్ధికి ఆమె చేస్తున్న కృషిని కొనియాడుతూ, ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రజలకు మరింత దగ్గర చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ కుటుంబ సభ్యులతో కలిసి వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉదయ్ గౌడ్ ను పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ఆత్మకూరు ఎం, ఏప్రిల్ 29/క్రైమ్ మిర్రర్:**యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పంతంగి ఉదయ్ కిరణ్ గౌడ్ తాత పంతంగి మస్తాన్ గౌడ్ ఇటీవల మృతి చెందగా మస్తాన్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. అనంతరం ఉదయ్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీర్ల శంకర్, మండల అధ్యక్షుడు గంగాపురం మల్లేశం, సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు కొప్పుల చిన్న వెంకటరెడ్డి, భూమండ్ల శ్రీనివాస్, కంకల ఎలేందర్, బాల్ద వెంకటేష్ , వంగాల మహేందర్ గౌడ్, భూమండలి ఇస్తారి, వంగాల మల్లేష్ గౌడ్, కొల్లూరు యాదగిరి, లోడే మల్లేష్, సీసా రాములు, తదితరులు పాల్గొన్నారు.



# వడగండ్ల వానకు తడిసిన వడ్లను పరిశీలించిన ఆర్డీఓ

**ఆత్మకూరు ఎం, ఏప్రిల్ 29/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెపాడు, పారుపల్లి గ్రామాల్లో మంగళవారం సాయంత్రం కురిసినటు వంటి వడగండ్ల వానకు ఐకెపి కొనుగోలు కేంద్రాల్లోనీ తడిసినటువంటి వరి ధాన్యాన్ని పరిశీలించిన భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి. అనంతరం ఆర్డీఓ రైతులతో మాట్లాడుతూ మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పల్లెపహాడు పారుపల్లి గ్రామాల సర్పంచ్లు సుంకరి మంజుల పరశు రాములు,దయ్యాల మాధవి శ్రీనివాస్, ఉప సర్పంచ్ తవిటి మల్లారెడ్డి, వార్డు సభ్యులు,కొనుగోలు కేంద్రం సిబ్బంది, గ్రామ రైతులు, అధికారులు పాల్గొన్నారు.







## "పది" ఫలితాల్లో మైనార్టీ గురుకుల విద్యార్థుల విజయకేతనం

**చౌటుప్పల్, ఏప్రిల్ 29, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, అంకిరెడ్డిగూడెం గ్రామ పరిధిలోని మైనార్టీ గురుకుల విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరపు పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ సిహెచ్ బాలకృష్ణ తెలిపారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు మొత్తం 52 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా 51 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. వి మని చరణ్ 554/600, ఎం ఆదీశ్వర్ 546/600 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. కృషిచేసిన అధ్యాపకులను అభినందించారు.



## పదవ తరగతి పరీక్షల్లో ఆత్మకూరు(ఎం) మండలంలో 96.57శాతం ఉత్తీర్ణత

**ఆత్మకూరు ఎం, ఏప్రిల్ 29/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం నందు పదవ తరగతి పరీక్షలు-మార్చి 2026లో వెలువడిన పలితాలలో ఆత్మకూరు (ఎం)మండలం 96.57 శాతం ఉత్తిర్ణత సాదించటం జరిగినది. ఆత్మకూరు(ఎం)మండలం నందు బాలురు 78 మందికిగాను 76 మంది ఉత్తిర్ణత సాదిచటం జరిగినది(97.44%),బాలికలు 97 మందికిగాను 93 మంది ఉత్తిర్నత సాదించటం జరిగినది (95.88%),మొత్తం 175 మందికి గాను 169 మంది ఉత్తీర్ణత సాదించటం జరిగినది.(96.57శాతం).ఇందులో 100 శాతం ఉత్తిర్ణత సాదించిన పాఠశాలలు జి.ప.ఉ.పా. కోరటికల్, జి.ప.ఉ.పా.పల్లెర్ల, జి.ప.ఉ.పా. ఖప్రాయిపల్లి,జి.ప. ఉ.పా.పల్లెపహాడ్ పాఠశాలలు.మండల టాపర్స్ గా ప్రథమ: దిగోజు విష్ణు ప్రసాద్ 569 జి.ప.ఉ.పా.ఆత్మకూరు(ఎం),ద్వితీయ: యాస సుధాకర్ రెడ్డి 549 జి.ప.ఉ.పా.ఆత్మకూరు (ఎం), తృతీయ:ఈ.కృష్ణ చైతన్య 534 జి.ప.ఉ.పా.కూరెళ్ళ.ఈ విధముగా ఉత్తిర్ణత సాదించటం జరిగినదని మండల విద్యాధికారి కే,మహాదేవ రెడ్డి తెలిపారు.





## దేవరకొండ శ్రీను కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు తొర్ర విష్ణు

**ఆత్మకూరు ఎం, ఏప్రిల్ 29/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ శ్రీను కుమార్తె వివాహానికి ?20,000 నగదు సహాయం అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు తొర్ర విష్ణు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం వినోద, మండల కాంగ్రెస్ నాయకులు కందడి అనంత రెడ్డి,ముద్దసాని సిద్ధులు గౌడ్,తిరునగరి యాదగిరి స్వామి,నోముల యాదగిరి,కోరే మల్లేష్,చెరుకు శ్రీను,మురారిశెట్టి సందీప్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు



## ఎంపిడిఓ కార్యాలయంలో లేబర్ రిపోర్టు పై సమీక్షించిన అడిషనల్ డిఆర్డీఓ

**ఆత్మకూరు ఎం, ఏప్రిల్ 29/క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజున మండలాభివృద్ధిఅధికారి కార్యాలయంలో అడిషనల్ డిఆర్డీఓ గుర్రం సురేష్ మండల కేంద్రంలోని ఉపాధి హామీ సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ఉపాధి హామీ కార్మికులు పనికి హాజరుపైన సమీక్షా నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులను పనులకు హాజరయ్యేందుకు ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన కార్మికులను కలిసి పనిపైన వారిలో అవగాహన కల్పించి ఎక్కువగా హాజరైయ్యేవిధంగా చూడాలని సూచించారు. పని ప్రదేశంలో నీడ నీరు, ప్రథమ చికిత్స పెట్టె సమకూర్చాలని పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు. పనుల కొరత లేకుండా కొత్త పనులు గుర్తించి గ్రామ పంచాయతీ తీర్మానాన్ని తీసుకుని ఎస్టీమేషన్లు వేసి శాంక్షన్లు పొంది కార్మికులకు పూర్తి స్థాయిలో పనులు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్డీఓ గుర్రం సురేష్, ఎంపిడిఓ జే రాములు నాయక్,ఎంపీఓ నారగోని శ్యామ్ కుమార్ గౌడ్, ఉపాధి హామీ



ఏపీఓ బి రమేష్,ఈసీ ఎస్ శ్రీనివాస్, టీఏలు ఏ మల్లేశం,డి శ్రీశైలం, జే యాదిరెడ్డి, డి నిర్మల,కంప్యూటర్ ఆపరేటర్లు బి శ్రావణ్ కుమార్ గౌడ్,మజీద్ మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గడ్డం దశరథ గౌడ్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**ఆత్మకూరు ఎం, ఏప్రిల్ 29:/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడును పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.దశరథ గౌడ్ శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి పొందుతు న్నాడు.ఈ విషయం తెలుసుకున్న బిక్షమయ్య గౌడ్ దశరథ గౌడ్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ మందాడి రామకృషా ణరెడ్డి,కోరే బిక్షపతి, యువజన మండల నాయకులు చుంచు నాగరాజు, లోడి శ్రీనివాస్ గౌడ్, తదితర నాయకులు ఉన్నారు.



## ఆడపడుచుకు పెళ్ళికానుక అందజేత



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రాపోలు రఘుపతి మౌనిక కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి,దాసిరెడ్డిగూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో పెళ్లి కానుకగా10,116 రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ రాపోలు గోపి,మాజీ సర్పంచ్ కొమురెల్లి సరిత సంజీవరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు దంతూరి నరేష్ కుమార్ గౌడ్, మొగుళ్ళ శ్రీనివాస్ , సర్పంచ్ పడమటి మమతారెడ్డి, సుర్కంటి వెంకటరెడ్డి కొమురెల్లి నాగిరెడ్డి, కొమురెల్లి పురుషోత్తం రెడ్డి, పడమటి దామోదర్ రెడ్డి పాశం పిచ్చిరెడ్డి,కునపూరి చంద్రయ్య,గోధుమ గడ్డ మల్లారెడ్డి,నారి ధర్మయ్య,నగేష్, అశోక్,రామకృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్





**ఆత్మకూరు ఎం, ఏప్రిల్/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ బుధవారం రోజు వివిధ వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వారు ఆలేరు పట్టణంలో నిహారిక – సత్య మాధవ్ వివాహము, గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన దంతూరి మల్లయ్య గౌడ్ కుమారుని వివాహము మరియు బొమ్మలరామారానికి చెందిన సుర్వి వారి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరును ఆశీర్వదించారు.

## డీజీల్ -పెట్రోల్ కొరతను నివారించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

**డీజీల్ దొరకక పోవడంతో రవాణా,వరి కోత, వ్యవసాయ పనులు నిలిచి పోయాయి**

**డీజిల్ -పెట్రోల్ కొరత నివారించాలి బేజాడి కుమార్**

**ఆత్మకూరు ఎం, ఏప్రిల్ 29/క్రైమ్ మిర్రర్:** భారతదేశంలో డీజిల్,పెట్రోల్ దొరకక వ్యవసాయ పనులు నిలిచిపోయాయి అని,రవాణా స్తంభించిపోయిందని,డీజిల్ లేక ట్రాక్టర్లు,వరి కోత యంత్రాలు ఆగి పోయాయని, ఆటోలు నడవక పోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పెట్రోల్ డీజిల్ కొరతను నివారించాలని బేజాడి కుమార్ మాట్లాడుతూ దేశంలో నేడు డీజిల్,పెట్రోల్ దొరకక పోవడంతో వ్యవసాయ పనులు ఎక్కడికి అక్కడ నిలిచిపోయాయి అని,రవాణా వ్యవస్థ ద్విచక్ర వాహనాలు నిలిచిపోయాయి అని,వరికోత, రైస్ మిల్లులు డీజిల్ లేక పనులు ఆగిపోయాయి అని,ఇదే అవకాశంగా భావించిన కొంత మంది బ్లాక్ లో డీజిల్ లీటర్ 300 రూపాయలు చొప్పున అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని,కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజల ఇబ్బందులు పట్టించుకోకుండా బెంగాల్, కేరళ ఎన్నికల ప్రచారంలో మునుగుతున్నారని, దేశంలో డీజిల్, పెట్రోల్ కొరతను నివారించాల్సిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేస్తుందని, అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు కలిసి ఇరాన్ మీద దాడి చేస్తుంటే బీజేపీ ప్రభుత్వం మాత్రం అమెరికాకు మద్దతు ఇవ్వడం భారత దేశంకు చాలా నష్టం అని, వెంటనే దేశంలో డీజిల్, పెట్రోల్ కొరతను నివారించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.




# ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు ఇవ్వాలి

**- గడ్డపార మొనకోసం 200 రూపాయలను కేటాయించాలి**

**- పే స్లిప్పులు వెంటనే అందించాలి**

**-సిర్పంగి స్వామి**

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి**



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలందరికీ వెంటనే పనిముట్లను అందించాలని గడ్డపార మొనకోసం 200 రూపాయలు ఇవ్వాలని,పే స్లిప్పులు వెంటనే అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.బుధవారం రోజున వలిగొండ మండలం లింగరాజుపల్లి గ్రామంలో ఉపాధి పని ప్రదేశంలో జరిగిన కూలీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ప్రారంభంలో పనిముట్లను ఇచ్చి 20 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ పనిముట్లను అందించలేదన్నారు, అదేవిధంగా కూలీలు గడ్డపార మొనకోసం 200 రూపాయలని ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వెంటనే ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చే పే స్లిప్పుల వల్ల కూలీలకు దేనికోసం ఎంత డబ్బులు పడుతున్నాయో అర్థమయ్యేదని నేడు పే స్లిప్పులు ఇవ్వకపోవడం వల్ల వారికి ప్రభుత్వం ఇచ్చే కూలి డబ్బులతో పాటు పనిముట్లకు ఇస్తున్నారా ఇస్తలేరా అనేది అర్థం కావడం లేదని వెంటనే ప్రభుత్వం కూలీలందరికీ స్లిప్పులను అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యల్లో భాగంగా కూలీలకు పనులు దొరకకుండా 40 శాతం రాష్ట్రప్రభుత్వం తమ వాటాను భరించాలని ఆలోచనలను తీసుకొచ్చిందన్నారు, ప్రభుత్వం 40 శాతం ముందస్తు డబ్బులు చెల్లించకుంటే కూలీలకు పనులు దొరికే అవకాశం లేదని ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి కేటాయించే నిధులను పక్కదారి పట్టిస్తూ ఇతర రంగాలకు మళ్లించడం అన్యాయమని ఇది కూలీలకు మోసం చేయడమే అని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బోడిగే సాయిలు, కలిమేర కాశయ్య,కూలీలు గోలన్కొండ గోపాల్,గోపగోని కవిత,యశోద,బాగ్యమ్మ,ప్రమీల,జయమ్మ,సుజాత,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# "పది" ఫలితాల్లో "గ్రీన్ గ్రోవ్" విద్యార్థుల విజయ దుందుభి



**చౌటుప్పల్, ఏప్రిల్ 29, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని "గ్రీన్ గ్రోవ్ " పాఠశాలకు చెందిన విద్యార్థులు 2025–26 విద్యా సంవత్సరపు పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.అక్షర్ 585 /600, సహస్ర581/600, జయచంద్ర 570/600 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కృషితో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే తమ పాఠశాల లక్ష్యమని పేర్కొన్నారు. 100% ఉత్తీర్ణత కు కృషిచేసిన అధ్యాపకులను అభినందించారు.

# వడగండ్ల వానతో నష్టపోయిన రైతాంగాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్




**ఆత్మకూరు ఎం, ఏప్రిల్ 29/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెపహాడు గ్రామంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మంగళవారం రాత్రి కురిసిన వడగండ్ల వానతో వరి ధాన్యం నష్టపోయిన రైతులను బుధవారం రోజున పరామర్శించారు. అనంతరం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ వారు తక్షణమే ప్రభుత్వము వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి తడిసిన ధాన్యానికి కూడా తగిన రేటు ఇవ్వాలని మరియు నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 30 వేల రూపాయలు తక్షణ సహాయం చేయాలని కోరారు.500 మద్దతు ధర ఏమోగానీ గింజ కొనే నాథుడే లేడు.ఇక రైతు విషయానికొస్తే ప్రభుత్వము రైతాంగాన్ని నిర్లక్ష్యం చేస్తుంది. రైతు బంధువు అనే ఒక పదానికి అర్థం లేకుండా విడతలవారీగా నెలకొక ఎకరానికి ఇవ్వడము రైతాంగానికి మోసపూరిత మైన కార్యక్రమంగా ప్రభుత్వ నిర్వహిస్తుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆత్మకూరు(ఎం) మండలంలోని పల్లెపాడు, పారుపల్లి ఇతర గ్రామాలలో మంగళవారం సాయంత్రం మరియు రాత్రి వడగండ్ల వానతో వరి తడిసి ముద్దై నష్టపోయిన ప్రాంతాలలో రైతాంగాన్ని పరామర్శించినారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ జడ్పీటీసీ మందాడి రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి,పల్లెపహాడు గ్రామ సర్పంచ్ సుంకరి మంజుల పరశురాములు,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మాజీ వైస్ ఎంపీపీ కాలే మల్లేష్,మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్,మాజీ ఎంపీటీసీ బూడిద రాములు, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ఎస్ఎస్సీ ఫలితాల్లో మెరుగైన ప్రతిభ - హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి** మహ దేవ్పూర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ)లో ఎస్-ఎస్సీ ఫలితాల్లో విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచారు. పాఠశాల విద్యార్థినులు మంచి మార్కులు సాధిస్తూ పాఠశాల పేరు ప్రతిష్టలను మరింత పెంచారు. ఈ ఫలితాల్లో పూల కీర్తి 529 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. జి. అంజలి 521 మార్కులతో రెండవ స్థానాన్ని, ఎస్.డి. షఫాన 520 మార్కులతో మూడవ స్థానాన్ని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థినులను అభినందించారు. కృషి, పట్టుదలతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని, ఈ విజయాలు ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. అలాగే విద్యార్థినుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు రోజురోజుకు మెరుగుపడుతున్నాయని, భవిష్యత్తులో మరింత మంచి ఫలితాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పది ఫలితాల్లో మండల టాపర్ గా సాత్విక్ చరణ్



**క్రైమ్ మిర్రర్,మంగపేట** రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలం లోని కమలాపురం ఆదర్శ హై స్కూల్ కు చెందిన సి హెచ్. సాత్విక్ చరణ్ కు 600 మార్కులకు గాను 575 మార్కులు సాధించి మండలం లో మొదటి స్థానంలో నిలిచాడు. మొత్తం 42 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందులో 26 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు వచ్చాయని వంద శాతం ఉత్తిర్ణత సాధించమని అదర్శ హై స్కూల్ కరస్పాండెంట్ వల్లూరిపల్లి ప్రసాద్ తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాల విభాగంలో రాజుపేట పిఎం శ్రీ హై స్కూల్ లో మండల టాపర్ గా బొంగు గౌరీ ప్రియ 574 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఐఏఎస్, అడిషనల్ సీఈఓ వాసం వెంకటేశ్వర్ రెడ్డి మహేశ్వరం ఆసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించిన (7) మంది సహాయ ఎన్నికల నమోదు అధికారులు, (52)బీఎల్వో సూపర్వైజర్లు, బిఎల్వో లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం బడంగ్ పేట కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ సీఈఓ మాట్లాడుతూ, 2025 ఓటరు జాబితాలోని అర్హులైన ఓటర్లందరినీ 2002 ఓటరు జాబితాతో అనుసంధానించాలని సూచించారు. పట్టణ ప్రాంత నియోజక వర్గాలలో మ్యాపింగ్ ప్రక్రియ చాలా నెమ్మదిగా జరుగుతుందని, బీఎల్ వోలు అందరూ ఇంటింటికి వెళ్ళి ఓటర్ల వివరాలు సేకరించి త్వరితగతిన మ్యాపింగ్ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన బి ఎల్ ఏ లు సహాయం తీసుకోవాలని, రెసిడెన్షియల్ కాలనీ వాసులతో సమావేశాలు నిర్వహించి అందరినీ మ్యాపింగ్ అయ్యేలా చూడాలని ఆదేశించారు, ఓటర్లందరూ కూడా సహకరించి సర్ ప్రక్రియలో భాగంగా అందరూ మ్యాపింగ్ చేయించుకోవాలని కోరారు. అర్బన్ ప్రాంతంలో సర్ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ చాలా నెమ్మదిగా సాగుతోందని బడంగ్ పేటలో 26 శాతం, సరూర్నగర్ సర్కిల్లో 35 శాతం, జలపల్లిలో 38 శాతం




మాత్రమే ఓటర్ మ్యాపింగ్ ఉండడం వల్ల నియోజకవర్గ మ్యాపింగ్ శాతం కూడా చాలా తక్కువ ఉందని కాబట్టి కమిషనర్లు మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఈఆర్వో మరియు ఆర్డిఓ కందుకూరు ఎన్ జగదీశ్వర్ రెడ్డి, బడంగ్ పేట డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, జల్పల్లి డిప్యూటీ కమిషనర్లు వెంకట్రామ్, మహేశ్వరం సరూర్నగర్ బాలాపూర్ తహసిల్దారులు, చిన్న అప్పలనాయుడు, వేణుగోపాల్, ఇందిరా దేవీ, సరూర్నగర్ సర్కిల్ సహాయ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు, కందుకూరు డిప్యూటీ తహశీల్దార్ శేఖర్, బిఎల్ఓ సూపర్వైజర్లు మరియు పలువురు బి ఎల్ వో లు పాల్గొన్నారు.

# క్యాతనపల్లిలో కౌన్సిల్ భేటీ






### 36 అంశాలకు ఏకగ్రీవ ఆమోదం

**రామకృష్ణాపూర్,ఏప్రిల్ 29 (క్రైమ్ మిర్రర్)** క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం ఛైర్మన్ గొడిసెల సంధ్యారాణి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. సమావేశంలో 36 అంశాలను ఇన్చార్జి మేనేజర్ సభ్యులకు వివరించగా, కౌన్సిల్ సభ్యులు వాటిని ఏకగ్రీవంగా ఆమోదించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని బి-జోన్ నుంచి విద్యానగర్ వరకు 400 మీటర్ల స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు గురించి. సింగరేణి భూములపై నివసిస్తూ రూ.2,500 డీడీ చెల్లించిన సుమారు 1700 మందికి పట్టాలు మంజూరు చేసేలా జిల్లా కలెక్టర్‌కు లేఖ రాయాలని తీర్మానించారు. మున్సిపల్ కార్యాలయం శిథిలావస్థలో ఉండటంతో రూ.6 కోట్ల వ్యయంతో కొత్త భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. పట్టణంలో ఎండిపోయిన బోరు బావుల స్థానంలో కొత్త బోర్లు వేయించడం,మోటర్లు అమర్చడం వంటి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. పట్టణంలో కుక్కలు,కోతుల బెడదను నివారించేందుకు కుక్కలకు వ్యాక్సినేషన్ చేయించాలని, కోతులను పట్టుకొని అడవిలో వదలాలని కోరారు. రోడ్లపై చెత్త వేయువారిపై కఠినంగా వ్యవహరించనున్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇంటి యజమాని మరణించిన పక్షంలో ఎన్ఎఫ్‌బీఎస్ పథకం కింద లభించే రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అర్హులు వినియోగించుకోవాలని సూచించారు. మే 11 నుంచి జూన్ 9 వరకు నిర్వహించే జనాభా గణన సర్వేకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్ పర్సన్ మిట్టపల్లి సరిత, కౌన్సిల్ సభ్యులు ఇన్చార్జి మేనేజర్ కే.సతీష్, డి.ఈ ఎం సుమతి,జి ఆశ్రిత్ ఎంఏఈ,రాజ్ కుమార్ టి పి ఎస్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# "పది" ఫలితాల్లో "ఆదర్శ" విద్యార్థుల విజయ దుందుభి

**చౌటుప్పల్, ఏప్రిల్ 29, క్రైమ్ మిర్రర్ :**

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రం లక్కారం గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాల, కళాశాల కు చెందిన విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరపు పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ శివ స్వరూపారాణి తెలిపారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో తమ ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు మొత్తం 86 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా 83 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శివ స్వరూప రాణి తెలిపారు. చిరందాసు గాయత్రి 571/600,బోరెడ్డి కేతన 565/600, ఎం వర్షిత 561/600, వాక.హిగ్నేష్ 555 /600, వి సాయిరాం 552 /600, బొడ్డుపల్లి చైతన్య సాయిశ్రీ 549/600, అలేఖ్య 543/ 600, అంశుమన్532/600 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన 83 మంది విద్యార్థులలో 20 మంది విద్యార్థులు 500 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ శివ స్వరూప రాణి, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియజేశారు. కృషిచేసిన అధ్యాపకులను ప్రిన్సిపాల్ అభినందించారు.

# మే10న నిర్వహించే మోడీ సభకు అధికసంఖ్యలో కార్యకర్తలను తరలించాలి

### మే4,5తేదీల్లో జరిగే ప్రశిక్షణ శిబిరానికి నాయకులు కార్యకర్తలు హాజరు కావాలి

### ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీదర్ రెడ్డి

**ఆత్మకూరు ఎం, ఏప్రిల్ 29/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన నిర్వహించడం బుధవారం రోజు జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్. ఈ సందర్భంగా తుమ్మల మురళీదర్ రెడ్డి మాట్లాడుతూ తేదీ:10-5-2026 రోజున మోడీ సభకు కార్యకర్తలను అధిక సంఖ్యలో తరలించాలని మే 4,5 తేదీలలో జరిగే ప్రశిక్షణ శిబిరానికి నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని కోరినారు. జిల్లా కిసాన్



మోర్చా కార్యదర్శి బండారి సత్యనారాయణ,బీజేవైఎం జిల్లా కార్యదర్శి దయ్యాల కుమారస్వామి,బిజెపి కిసాన్ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు అంబుజా అంజయ్య,మండల ఉపాధ్యక్షులు సాయి రెడ్డి చంద్రారెడ్డి,కోశాధికారి బూడిది నరసింహ,భూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య,రేగటి సురేష్, బిజెపి పార్టీ నాయకులు నాగం సత్తిరెడ్డి,పరకాల రాంబాబు,మేడి సాగర్,గజ్జెల్లి మధు,బొజ్జ పవన్, బండారు సాయి,తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఆత్మకూరు ఎం, ఏప్రిల్29/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు బస్ స్టాండ్ సమీపంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బుధవారం ప్రారంభించారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో తోడ్పడతాయని ఆయన అన్నారు. అవసరమైన చోట్ల ప్రజల సౌకర్యం చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు సేవా నిరతితో ముందుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీర్ల పౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత, మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, సిఐ యాలాద్రి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఎ ఎజాస్, మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, కౌన్సిలర్లు పస్తం ఆంజనేయులు, జూకంటి సంపత్,కాంగ్రెస్ నాయకులు ఎంఏస్ విజయ్ కుమార్, నీలం



వెంకటస్వామి, చింతకింది మురళి, శికిలం శ్రీనివాస్,బరిగే శ్రీనివాస్, ఆలేటి అనిల్, మల్లెల శ్రీకాంత్, ఎండి ఇమ్రాన్, కాసుల భాస్కర్ పాల్గొన్నారు.

# అకాల వడగండ్ల వర్షానికి రైతుల బతుకులు ఆగమాగాం

### ఆత్మకూరు(ఎం)బిజెపి మండల శాఖ రైతన్నకు అండగా భరోసా

### ఆ సమయంలో పరిశీలనకు వచ్చిన ఆర్డీఓ కృష్ణారెడ్డి

### నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని హామీ

**ఆత్మకూరు ఎం, ఏప్రిల్ 29/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని పారుపల్లి పల్లెపాడు గ్రామాలలో మంగళవారం సాయంత్రం అతి విపరీతంగా వడగండ్ల వాన కురువడం వల్ల భారీగా నష్టపోయిన రైతులకు భరోసా ధైర్యం కల్పించడానికి నేడు పల్లెపాడు పారుపల్లి గ్రామాల్లోని రైతులను బుధవారం రోజున పరామర్శిస్తూ ప్రభుత్వం పంట నష్టాన్ని చెల్లించాలని నష్టపోయిన ఎకరానికి రైతుకు వరిపంటకు,మామిడి తోటల రైతులకు ఎకరాకు 50 వేలు చొప్పున చెల్లించాలని,తడిసిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేయడం జరిగింది. ఆ సమయంలో పరిశీలనకు వచ్చిన ఆర్టీవో కృష్ణారెడ్డి వారికి హామీ ఇస్తూ నష్టపోయిన ప్రతిరైతు సమాచారం సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అక్కడే ఆర్టీఓ ధాన్యం కొనుగోలు కేంద్రానిర్వాకులతోటి మరియు లారీ ట్రాన్స్పోర్ట్ యజమాన్యంతోటి రైస్ మిల్లర్లతో మాట్లాడి రేపటినుండి ప్రతి సెంటర్కు రెండు లారీలు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, బీజేవైఎం జిల్లా





ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఆంబోజు ఆంజనేయులు,ఎస్సీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గజల్ మధు,మండల కార్యదర్శి బూడిద నరసింహ, పల్లెపాడు బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టిపెల్లి కుమార్, రాగటి సురేందర్,స్థానిక సర్పంచ్ సుంకరి మంజుల పరుశురాములు, ఉప సర్పంచ్, మాజీ సర్పంచ్,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలు అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థులు



**ఆత్మకూరు ఎం,ఏప్రిల్ 29/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీలోని విజ్ఞాన్ హై స్కూల్ చైర్మన్ పగిడాలా జలందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలను 2010లో స్థాపించి నాటి నుండి నేటి వరకు క్రమశిక్షణ విద్యా బోధన చేస్తూ తనదైన శైలిలో జిల్లా రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధిస్తుందని తెలిపారు. బుధవారం రోజున 10వ తరగతి ఫలితాల్లో జిల్లాలో ద్వితీయ స్థానాన్ని సాధించిన ఎస్. సాయి మాధవ్ 581/600 ప్రభంజనం సృష్టించాడని తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్పులు సాధించిన విద్యార్థులను 3వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుమ్ శఫీక్ అహ్మద్, 30వ వార్డు కౌన్సిలర్ లయిక్ అహ్మద్ లు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మంచి మార్గం ఎంచుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాలలో విద్యార్థులు 69మంది విద్యార్థులలో 43 మంది 500 పైగా మార్కులు సాధించారని,26 మంది విద్యార్థులు 400 మార్కులు పైగా సాధించారాని తెలిపారు.ప్రతి సంవత్సరం ఇలాగే ఈ విద్యా సంవత్సరంలో మంచి ర్యాంకులు సాధించామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి మరియు ప్రిన్సిపాల్స్ అపర్ణ,స్వాతి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి నారాయణ హై స్కూల్‌కు గర్వకారణం...

## మనస్విని అద్భుత విజయం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి** శంకర్ పల్లి ప్రాంతంలో విద్యా ప్రగతికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన నారాయణ హై స్కూల్ మరోసారి గర్వపడేలా చేసింది. ఈ విద్యాసంస్థకు చెందిన ప్రతిభావంతురాలైన విద్యార్థిని మనస్విని 10వ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకుంది. 600




మార్కులకు గాను 584 మార్కులు సాధించి, ఆమె తన కృషి, పట్టుదలతో పాటు విద్యపై ఉన్న అంకితభావాన్ని చాటుకుంది. కేవలం మార్కులు సాధించడమే కాదు, తన లక్ష్యాన్ని చేరుకోవడానికి చేసిన నిరంతర శ్రమ ఆమెను ఈ స్థాయికి తీసుకువచ్చింది. మనస్విని ఈ విజయానికి ప్రధాన కారణం ఆమె క్రమశిక్షణ, రోజువారీ కఠిన సాధనతో పాటు పాఠశాల ఉపాధ్యాయుల సమర్థవంతమైన మార్గదర్శకత్వం. విద్యార్థుల ప్రతిభను వెలికితీసి, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే విధంగా నారాయణ హై స్కూల్ నిర్వహణ ఎప్పటికప్పుడు కృషి చేస్తోంది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మనస్వినిని హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మరింత గౌరవాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. మనస్విని సాధించిన ఈ విజయం, ఇతర విద్యార్థులకు కూడా స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. కష్టపడితే ఏదైనా సాధ్యమే అనే నమ్మకాన్ని ఈ ఫలితం మరోసారి నిరూపించింది. “ఈరోజు చేసిన కష్టం... రేపటి విజయానికి పునాది”. ఇలాంటి ప్రతిభావంతుల విజయాలతో శంకర్ పల్లి విద్యా రంగం మరింత ముందుకు సాగాలని అందరూ ఆశిస్తున్నారు.

# అర్హులైన ప్రతి పేదవాడికీ ఇందిరమ్మ ఇల్లు





**జూన్ నుంచి రెండవ విడత పంపిణీ: మంత్రి వివేక్ వెంకటస్వామి**

**నియోజకవర్గానికి కోట్లాది రూపాయల నిధులు**

**చెన్నూరులో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**

**యువతకు విదేశీ ఉపాధి పై ప్రత్యేక దృష్టి**

**చెన్నూర్, ఏప్రిల్ 29 (క్రైమ్ మిర్రర్)** అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.చెన్నూర్ మండలం బావురావుపేటలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి పాల్గొన్నారు.ఇప్పటికే 100 ఇండ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉండగా,మిగతావి నిర్మాణ దశలో ఉన్నాయని మంత్రి తెలిపారు.అర్హత ఉన్నప్పటికీ ఇండ్లు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.మొదటి విడతలో రూ.5,500 కోట్లు విడుదల చేసి, లబ్ధిదారుల పనులను దశలవారీగా పరిశీలించి బిల్లులు చెల్లిస్తున్నట్లు చెప్పారు. రెండో విడతను జూన్‌లో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.బావురావుపేట--కత్తెరసాల రహదారికి రూ.5 కోట్లు, బావురావుపేట--కాచనపల్లి రహదారికి రూ.3 కోట్లు మంజూరు చేసి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో రహదారులు,మురుగు కాలువలు,తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.300 బోర్‌వెల్స్ ఏర్పాటు చేసి నీటి సమస్యను తగ్గించినట్లు వివరించారు.భూ నిర్వాసితులకు రూ.26 కోట్ల నష్టపరిహారం మంజూరు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.గ్రామాల్లో హైమాస్ లైట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.నిరుద్యోగ యువతకు విదేశీ ఉపాధి కల్పనలో భాగంగా జర్మన్ భాష శిక్షణ ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా శిక్షణ కల్పించి ఉపాధి అవకాశాలు పెంచుతున్నట్లు చెప్పారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అనంతరం మంత్రి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. చెన్నూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.అలాగే 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, బీసీ సంక్షేమ వసతి గృహం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత

**డ్రగ్స్ నిర్మూలనకు సంఘటితంగా పోరాడాలి**

**నేరేడుచర్ల మండల ఎస్ఐ రవీందర్**



**క్రైమ్ మిర్రర్ , నేరేడుచర్ల** డ్రగ్స్ వల్ల యువ శక్తి విచ్ఛిన్నం అవుతుందని,డ్రగ్స్ మత్తులో దాడులు, నేరాలు పెరుగుతున్నాయని, డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నిర్వహిస్తున్న బాలల భద్రత డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమం సందర్భంగా నేరేడుచర్ల పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రజా రవాణా వాహనాలను బస్సులు ఆటోలు ఇతర వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలలో భాగంగా గంజాయి లాంటి మత్తు పదార్థాలను ఎవరైనా తరలిస్తున్నారు అని నిఘా ఉంచారు. అనంతరం స్థానిక ప్రజలకు ఎస్ఐ అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ అనే మహమ్మారి పీడిస్తున్నదని దీని బారి నుండి మన పిల్లలను యువతను మన సమాజాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని ఎస్సై తెలిపారు. డ్రగ్స్ మత్తుకు బానిసలై యువత ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారని బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని తెలిపారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా జరగకుండా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేసిందని దీనికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించి డ్రగ్స్ నిర్మూలన భాగస్వామ్యం కావాలని తెలియజేశారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభా చాటిన ప్రెసిడెంట్ స్కూల్స్ విద్యార్థులు






**ఆత్మకూరు ఎం,ఏప్రిల్ 29/ఏప్రిల్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీలోని ప్రేసిడెన్సి స్కూల్స్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విద్యార్థులు 100% పై ఫలితాల్లో జిల్లా స్థాయిలో ప్రభంజనం సృష్టించిందని జిల్లాలో సెకండ్ ర్యాంకుతో శ్రావ్య 581/600 పొందారని ప్రెసిడెన్సీ గ్రూప్స్ ఆఫ్ చైర్ పర్సన్ తీగల జయలక్ష్మి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా అత్యుత్తమ ఫలితాలతో జిల్లాలో ముందంజలో నిలవడం సంస్థ ప్రతిష్టను మరింత పెంచిందని అన్నారు.ఈ విద్యా సంవత్సరంలో మా విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచి 100% ఉత్తీర్ణత సాధించడం గర్వకారణం.ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులైన పి సాత్విక్ 571,ఆశ్రీత 564,సి ఎచ్.సాత్విక 563,ధనలక్ష్మి 557,నాగ చరణ్ 552,టీ.శ్రీనిధి 552,550కి పైగా మార్కులు సాధించిన వారు 8మంది 500కి పైగా మార్కులు సాధించిన వారు 35 మంది విద్యార్థుల ప్రతిభను వెలికితీసే ఆధునిక బోధన పద్ధతులు, నిరంతర పరీక్షలు, వ్యక్తిగత శ్రద్ధ, మరియు క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణం ఈ విజయానికి మూలస్థంభాలు. ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల విశ్వాసం, మరియు విద్యార్థుల కృషి కలిసి ఈ అద్భుత ఫలితాలను సాధించాయని అన్నారు. అనంతరం జిల్లాలో ద్వితీయ ర్యాంకు సాధించిన శ్రావ్యను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ, వారి తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయ బృందానికి పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించింది.విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో “లార్డ్స్” విద్యార్థుల విజయ దుందుభి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** పదవ తరగతి పరీక్ష ఫలితాలలో లార్డ్స్ విద్యార్థుల విజయకేతనం ఎగురవేశారు. పరీక్షలు ఏవైన ఫలితాలలో మేమే నెం.1 అనే విధంగా లార్డ్స్ విద్యార్థులు తిరుగులేని ఆధిక్యతను ప్రదర్శిస్తూ ప్రభంజనం సృష్టించారు. పదవ తరగతి ఫలితాలల్లో విద్యార్థులు సహస్ర 589, అక్షర 587, ప్రవళిక 585, సాయి కృతి 584, శెట్టిపల్లి అక్షిత్ 581, తేజస్విని 580, చింతల రోషిణి 580, జయవంశీ 579, హన్విత్ 577, కార్తీక్ 576, హాసిని 575 తోపాటు 11 మంది విద్యార్థులు 575 పైగా మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో అగ్రగామిగా నిలిచారు. అంతే కాకుండా 52 విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించడం జరిగింది.150 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. ఉత్తమ ప్రతిభ కనుంచిన విద్యార్థులను మరియు తల్లితంద్రులను పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్ కుమార్ అభినందించడం జరిగింది. విద్యార్థుల ఫలితాలకై కృషి చేసినందుకు టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బందిని కూడా అభినందించం జరిగింది.